అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న శివలింగయ్య

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, జనవరి 29 : ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా వాణి'లో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి 64 దరఖాస్తులను స్వీకరించారు. జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన దివ్యాంగుడు గుండె భిక్షపతి భూదాన్ ద్వారా తమతో పాటు మరో మూడు దళిత కుటుంబాలకు సర్వే నంబర్ 626/ఏలో ఇచ్చిన 2 ఎకరాల భూమిని కొందరు అక్రమంగా వారి పేరిట పట్టా చేసుకున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన గుగ్గిల్ల ఐలయ్య తన భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన గాదె చిట్టిబాబు తనకు మీ సేవా కేంద్రం మంజూరు చేయాలని అర్జీ అందజేశారు. రఘునాథపల్లికి చెందిన సందీప్ తనకు సదరం సర్టిఫికెట్‌తో పాటు పింఛన్ మంజూరు చేయించాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీఈవో కే రాము, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఇస్మాయిల్, సివిల్ సప్లై అధికారి రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ కేఆర్ లత, మత్స్య శాఖ అధికారి నాగులు, బీసీ సంక్షేమ శాఖ అధికారి బీ రవీందర్, లేబర్ అధికారి ఆర్ కుమారస్వామి, డాక్టర్ సుగుణాకర్‌రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'ఈవీఎం'లపై అవగాహన కలిగి ఉండాలి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం(ఈవీఎం), వీవీ ప్యాట్ల వినియోగంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో ఈవీఎం, వీవీ ప్యాట్లపై ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పర్మర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌తో పాటు జనగామలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాల్లో అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో రవీందర్, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం ప్రతినిధులు రావెల రవి, ఏగుర్ల విజయ్, రవి యాదవ్, జోగు ప్రకాశ్, ఇన్‌చార్జి డీపీఆర్వో పల్లవి, ఏపీఆర్వో దివ్యరాణి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గణిత పోటీలకు సందీప్‌కుమార్

జనగామ రూరల్, జనవరి 29: మండలంలోని గానుగుపహాడ్ ఉన్నత పాఠశాల విద్యార్థి రెడ్డబోయిన సందీప్‌కుమార్ రాష్ట్ర స్థాయి గణితశాస్త్ర ప్రతిభా పోటీలకు ఎంపికయ్యాడు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం హెచ్ఎం వంగాల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన గణిత పోటీల్లో తెలుగు మీడియం విభాగంలో సందీప్‌కుమార్ ప్రతిభ చూపాడు. ఈనెల 31న నిజామాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

భారీగా నల్లబెల్లం, పటిక పట్టివేత

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 29 : గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటికతో పాటు వ్యాన్‌ను సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం ఆయన వెల్లడించారు. వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌కుమార్, సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఆదేశాల మేరకు ఆదివారం ఎక్సైజ్ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందం దాడులు నిర్వహించింది. చిల్పూరు మండలం కొమ్ముగుట్ట క్రాస్ రోడ్ వద్ద గుగులోత్ ప్రవీణ్ సారా తయారీకి వినియోగించే 750 కిలోల బెల్లం, 300 కిలోల పటికను వ్యాన్‌లో తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. ప్రవీణ్‌ను విచారించగా అతడు ఇచ్చిన సమాచారంతో హుస్నాబాద్‌కు చెందిన పవన్ వద్ద తనిఖీ చేసి 250 కిలోల బెల్లం, లింగంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఫత్తేపూర్‌కు చెందిన లక్పతి ఆటోలో తరలిస్తున్న 150 కిలోల బెల్లంను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మొత్తంగా 1,150 కిలోల బెల్లం, 300 కిలోల పటిక, ఆటో, వ్యాన్‌ను స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు నరేశ్, మధు, హెడ్ కానిస్టేబుల్ యాకూబ్, సంజీవరావు, సిబ్బంది దస్తగిరి, యాకూబ్ పాషా, సలీమ్, బహుదూర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కరుణాకర్, రవీందర్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

VEHICLES FOR SALE
SUZUKI GIXXER/ NEW/ 2022-TS03ARTR4257, HONDA CB SHINE DISC/ NEW/ 2023-TS24 LTR4357, BAJAJ PULSAR 125CC NEON/ NEW/ 2020-TS04FJ3426, EICHER PRO 1110 HCAB& HSD 19 FT BSIII/USED/2016-TS04UB3375, HONDA SHINE DRUM/ NEW/ 2023-TS26 H3648, HERO HF DELUX/ NEW/ 2022-TS25ETR9869, BAJAJ PULSAR 150 CC /NEW/2021-TS03 FB8413, HERO SPLENDOR PLUS/NEW/2022-TS26H0178, HERO GLAMOUR DRUM SELF/ USED/ 2020-TS24 D5912, HERO SPLENDOR PLUS XTEC/ NEW/ 2022-TS24H0847, TVS XL 100/ NEW/ 2023-TS24 NTR3978.
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఓటరుగా నమోదు చేసుకోవాలి

తహసీల్దార్ విశాలాక్షి

బచ్చన్నపేట, జనవరి 29 : వరంగల్, నల్లగొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పట్టభద్రులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్సీ ఓటు కోసం పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జఫర్‌గఢ్, జనవరి 29 : గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎస్సై మహేందర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రాజ బీరయ్య, నాయకులు మంచాల ఎల్లయ్య, కత్తుల రాజు, గజ్జి రాజ్‌కుమార్, రవి, నల్లబోయిన రాజు, మంచాల అనిల్, కుమారస్వామి, కొడారి నాగరాజు, కుమార్, మల్లేశ్, కుమారస్వామి పాల్గొన్నారు.

పాఠశాలలో స్వయంపాలన

జనగామ రూరల్, జనవరి 29: మండలంలోని వడ్లకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రకాశ్, ఉపాధ్యాయులు శోభన్ బాబు, కనకయ్య, పద్మజ, శ్రీధర్, సునీత, మెహరున్నీసా బేగమ్, సరళాదేవి, రమాదేవి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అధికారుల పనితీరు మెరుగుపడాలి

- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- డాక్టర్లు నిర్లక్ష్యం వీడాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 29 : నియోజకవర్గంలోని అధికారుల పనితీరు మెరుగుపడాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం ఎంపీపీ కందుల రేఖా గట్టయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల సభకు డీఈ, ఈఈలు సైతం సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. బాధ్యతాయుతంగా పనిచేసి, ఇతరులకు ఆదర్శంగా నిలువాలని ఆయన కోరారు. 'ఎవరి వద్ద నేను కమీషన్ తీసుకోను.. ఏ అధికారి కూడా తీసుకోవద్దు.. తమ సేవలతో ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకునేలా పనిచేయాలి..' అని అధికారులకు శ్రీహరి సూచించారు.

స్టేషన్‌ఘన్‌పూర్ మండల సభలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అధికారులు

వారంలోగా సాగు నీరందించాలి

ఒకప్పుడు కరువుతో అల్లాడిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం కేసీఆర్ పాలనలో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా కరువు పోయి రెండు పంటలకు సాగు నీరందుతున్నదని కడియం శ్రీహరి అన్నారు. దీంతో పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి పెరిగి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ నియోజకవర్గం ముందువరుసలో నిలిచిందన్నారు. నియోజకవర్గంలో రిజర్వాయర్లున్నప్పటికీ తూములు, షటర్లు రిపేర్‌లో ఉన్నాయని, దీంతో నీరంతా లీకై వృథాగా పోతున్నాయన్నారు. పంట కాల్వల్లోని తుమ్మలను తొలగించాలని పక్షం రోజుల క్రితం అధికారులకు చెప్పి రూ.10 లక్షలు మంజూరు చేసినా నేటికీ స్పందించకపోవడంతో నాట్లు వేసుకున్న రైతులకు సాగు నీరు ఎలా అందిస్తారని ఆయన ప్రశ్నించారు. వారంలోగా సమస్యలు పరిష్కరించి సాగు నీరందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ఎనిమిది మంది డాక్టర్లుంటే తొమ్మిది కాన్పులు చేయడం, ప్రైవేటు దవాఖానలో 117 ప్రసవాలు జరగడం సిగ్గుచేటని కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ కిట్ ఉన్నప్పటికీ డాక్టర్ల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెరగడం లేదని, నిర్లక్ష్యం వీడాలన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన సూచించారు. అనంతరం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఘనంగా సన్మానించారు.

సేవలందించిన వారిని ప్రజలు ఆదరిస్తారు..

ప్రజలకు మెరుగైన సేవలందించిన వారిని ప్రజలు ఆదరిస్తారని, ఇందుకు తానే నిదర్శనమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజలకు చేరువయ్యారని వివరించారు. ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారుల పాలన వస్తే ప్రజాప్రతినిధుల పెండింగ్ బిల్లులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండలంలోని సర్పంచ్‌లను కడియం శ్రీహరి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్ స్వామి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, జేపీఎస్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రేపు జనగామలో జాబ్‌మేళా

జనగామ చౌరస్తా, జనవరి 29 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 31న ఉదయం 10.30 గంటలకు జనగామలోని కలెక్టరేట్ ఆవరణలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఉమారాణి ఒక ప్రకటనలో సోమవారం వెల్లడించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ ప్రైవేట్ కంపెనీల్లో మెషిన్ ఆపరేటర్లు (30), అసెంబ్లింగ్ ఆపరేటర్లు (200) ఉద్యోగాల కోసం జిల్లాలో ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ (వెల్డర్/ఫిట్టర్) పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు అని పేర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్ల లోపు ఉన్న వారు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, కలర్ పాస్ ఫొటోలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7995430401 సెల్ నంబర్‌లో సంప్రదించాలని ఉమారాణి సూచించారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- అధికారులు పారదర్శకంగా ఉండాలి
- ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, జనవరి 29: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డితో కలిసి కల్యాణలక్ష్మి పథకంలో 19 మంది లబ్ధిదారులకు రూ.లక్షా 116 చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల విషయంలో దళారులను ఆశ్రయించి డబ్బులు ఇవ్వొద్దని సూచించారు. సమస్యలుంటే తనకు నేరుగా ఫోన్ చేయాలని లేదా కలువాలన్నారు. పాలకుర్తి నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానన్నారు. ఎంపీపీ నల్లా నాగిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరు చేసిన 'కల్యాణలక్ష్మి' చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభ్యంతరం చెప్పడంతో ఇరు పక్షాల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, తహసీల్దార్ టీ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఇమ్మడి ప్రకాశ్, బానోత్ క్రాంతి, బైరి భార్గవ్, గుగ్గిళ్ల ఆదినారాయణ, కొమరోజు సోమన్న, జలగం కుమార్, పరశురాములు, గాదెపాక భాస్కర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

విద్యార్థులు మూఢనమ్మకాలను వీడాలి

జనగామ రూరల్, జనవరి 29: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి మూఢ నమ్మకాలను వీడాలని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు రమేశ్ అన్నారు. మండలంలోని చౌడారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం మూఢ నమ్మకాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి డీ రాణి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్వేత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ స్వప్న

కేజీబీవీ విద్యార్థినులకు అభినందన

జఫర్‌గఢ్, జనవరి 29 : జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన మండలంలోని కేజీబీవీ విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడారు. ఇటీవల జనగామలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థినులు పలు ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. సెల్‌ఫోన్‌తో విద్యార్థులు తమ భవిష్యత్‌ను ఎలా నాశనం చేసుకుంటున్నారో తెలియజేసేలా ప్రదర్శన ఇచ్చారని ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పలువురు అభినందించారు.

పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు ప్రముఖుల సన్మానం

సమ్మయ్యను సన్మానిస్తున్న ప్రముఖ నటుడు చిరంజీవి

దేవరుప్పుల, జనవరి 29: పద్మ శ్రీ అవార్డు గ్రహీత, జానపద చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను సోమవారం హైదరాబాద్‌లో ప్రముఖులు సన్మానించారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లికి చెం దిన గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ అవార్డును ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ప్రముఖ సినీ నటుడు చిరంజీవి తన ఇంటికి ఆహ్వానించి ఘనంగా సన్మానించాడు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సైతం సమ్మయ్యను సత్కరించారు.

బచ్చన్నపేట జీపీ పాలకవర్గానికి సన్మానం

బచ్చన్నపేట, జనవరి 29 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని సోమవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డితో పాటు ఉప సర్పంచ్ హరికృష్ణ, వార్డు సభ్యులను గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్‌తో పాటు సిబ్బంది కలిసి సత్కరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వీవోఏలు సైతం సన్మానించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లు తనతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములై ప్రభుత్వ పథకాలు విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో పాటు అంగన్‌వాడీ, వీవోఏ, ఆశ వర్కర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

9 నుంచి రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలు

జనగామ చౌరస్తా, జనవరి 29 : విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలను జనగామలో నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేఎల్ మర్రెడ్డి, బీ రవీందర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే నెల 9, 10, 11న రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి విద్యార్థులు, గైడ్ టీచర్లు, శాస్త్రవేత్తలు, ఇంద్రజాల ప్రదర్శకులు, జేవీవీ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌రావు, రసాల బాలరాజు, శోభన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసాచారి, కృష్ణమూర్తి, గూడెల్లి కృష్ణ, లక్ష్మణ్ జీ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి

బచ్చన్నపేట, జనవరి 29 : గ్రామాల్లోని సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి, సమన్వయంతో పరిష్కరించాలని జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి కోరారు. సోమవారం ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతికి రెండు నిముషాలు మౌనం పాటించారు. సభకు తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణతోపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. ముందుగా తహసీల్దార్ విశాలాక్షి మాట్లాడుతూ రేషన్‌కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఫిబ్రవరి వరకు అవకాశం కల్పించిందన్నారు. కరెంటు సమస్యలపై అధికారులు స్పందించడం లేదని పలువురు సభ్యులు సభ దృష్టికి తేగా ఎంపీపీ ట్రాన్స్‌కో ఏఈలను మందలించారు. సీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది సాయంత్రం వేళల్లో అందుబాటులో ఉండడం లేదని సభ్యులు రవీందర్‌రెడ్డి, లలిత, మసూద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తేనెటీగలు కుడితే కనీసం చికిత్స చేసే వారు లేరన్నారు. దీనిపై ఎంపీపీ స్పందిస్తూ 24 గంటల దవాఖానలో డాక్టర్లు మూడు షిఫ్టులుగా డ్యూటీ చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. పాఠశాలల్లో సమస్యలపై తనకు లెటర్ ద్వారా సమాచారం అందించాలని జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి కోరారు. అనంతరం పలు సమస్యలపై ఆయా శాఖల అధికారులతో చర్చలు జరిగాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్న తరుణంలో మండల పరిషత్ తరపున వారికి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనకయ్య గౌడ్, సర్పంచ్, ఎంపీటీసీలు వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, దివ్య, స్వామి, కవిత, కరుణాకర్‌రెడ్డి, ఖలీల్‌బేగం, రవీందర్‌రెడ్డి, వెంకట్, మల్లేశం, భవాని, అరుణ, మసూద్, సక్కుబాయి, లలిత, మధుప్రసాద్, సుశీల, తార, ఐలయ్య, కవిత, రమేశ్, సునీతా రాజు గౌడ్, మాధవి, సుంకె లక్ష్మి, కీసర లక్ష్మి, ఏపీఎం నాగేశ్వర్‌రావు, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ట్రాన్స్‌కో ఏఈలు రాజ్‌కుమార్, నర్సింహారెడ్డి, సీడీసీవో రమాదేవి, సూపర్‌వైజర్లు కవిత, మనోహర, పశువైద్యాధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి

చిన్నరామన్‌చర్లలో జీపీ భవనం ప్రారంభం

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్‌చర్లలో జీపీ భవనాన్ని సోమవారం జడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించారు. సర్పంచ్ ఎండీ ఖలీల్‌ఆజాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాగ్యలక్ష్మితో పాటు ఎంపీపీ నాగజ్యోతి మాట్లాడారు. జీపీ స్థల దాతలు డాక్టర్ మంజుల, పిన్నింటి మాధవరెడ్డి, పిన్నింటి సంజీవరెడ్డిని అభినందించింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గుర్రాల లలిత, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్య గౌడ్, జేపీఎస్ బుర్ర బానుచందర్, ఉప సర్పంచ్ గుర్రాల సిద్ధారెడ్డి, వార్డు సభ్యులు గూడ నాగరాజు, వెంకటేశ్వర్లు, సిద్ధులు, గురువారెడ్డి, ఎల్లమ్మ, లక్ష్మి, సిద్ధమ్మ, లక్ష్మయ్య, మహేశ్, పద్మ, కోఆప్షన్ సభ్యులు మల్లారెడ్డి, బాలరాజు, మంజుల, సర్పంచ్, ఎంపీటీసీలు, నాయకులు సతీశ్‌రెడ్డి, ఆజాం, నర్సిరెడ్డి, రాజు, మధుప్రసాద్, కనకయ్య, మల్లారెడ్డి, అంజయ్య, లక్ష్మన్, చంద్రం, కారోబార్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ గోదావరి జలాలు : కడియం

లింగాలఘనపురం, జనవరి 29 : మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఎకరాకూ గోదావరి జలాలను అందిస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన మండల సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఏవైనా ప్రజల కోసం పని చేయాలని, వివిధ పద్దుల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గానికి రూ.300 కోట్ల నిధులు రావాల్సి ఉందన్నారు. వాటిని హోల్డ్‌లో పెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఎంపీడీవో సురేందర్ నాయక్, తహసీల్దార్ వినయలత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొబైల్ లైబ్రరీల ఏర్పాటుకు చర్యలు

**అదనపు కలెక